RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
విసూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 141 పేజీలు: 08 గురువారం06నవంబర్2025



## హిందూ, ముస్లిం..
# కాంగ్రెస్ కు రెండు కళ్లు

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీకి హిందూ, ముస్లిం మతాలు రెండూ.. రెండు కళ్ల లాంటివని, తాము దేనినీ తక్కువ చేయబోమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌ను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులోఅవినీతికి సంబంధించి కేసీఆర్‌పై సీబీఐ కేసెందుకు పెట్టలేదని సవాల్ విసిరితే.. కిషన్‌రెడ్డి నాకు సవాల్ విసరుతున్నారు. నాతో చర్చలు జరపడం కాదు.. ఢిల్లీకి వెళ్లి మోదీ, అమిత్‌షాతో చర్చించండి. కేసీఆర్, కేటీఆర్ అరెస్టుకు ఎందుకు అనుమతించడంలేదని కొట్లాడండి” అని రేవంత్ ధ్వజమెత్తారు.కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌లను ఎప్పటి వరకు బొక్కలో వేస్తావో చెప్పి జూబ్లీహిల్స్‌లో ఓట్లు అడగాలి” అని సవాల్ చేశారు. కేటీఆర్ చర్చలకు సవాల్ అంటున్నారని, సవాల్ విసరడం, పారిపోవడం ఆయన జాతిలోనే ఉందని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు



# ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు

ప్రజా గొంతుక డెస్క్ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను, విధులను సక్రమంగా నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. బుధవారం సుదర్శన్‌రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు తన కార్యాలయంలో కుటుంబ సభ్యులతో సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ వచ్చిన తర్వాత ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, బీఆర్ఎస్ హయాంలో పనికిరాని పథకాలతో ప్రజలపై భారం పడిందని సుదర్శన్‌రెడ్డి అన్నారు.

# వరల్డ్ కప్ స్టార్లతో ప్రధాని భేటీ

విజేతలకు సన్మానంప్రజా గొంతుక డెస్క్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో మహిళల ప్రపంచ కప్ విజేత జట్టును ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జట్టును అభినందిస్తూ, టోర్నమెంట్‌లో వరుసగా మూడు ఓటముల తరువాత అద్భుతంగా పునరాగమనం చేసి గెలిచిన తీరును ప్రశంసించారు.సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను తట్టుకుని విజయాన్ని సాధించడం నిజంగా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.





# హామీలపై చర్చకు సిద్ధమా

ప్రజా గొంతుక డెస్క్ బిజెపి ఎన్నికలకు ముం దు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, అవకతవకలపై విచారణ జరిపిస్తామని ఎటువంటి హామీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డే కేసీఆర్, హరీశ్‌లను అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారని, తమకు సంబంధం లేని విషయాలను ఆపాదించడం సరికాదని అన్నారు. అరెస్టులు సం గతి పక్కన పెట్టి రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

# ముగ్గురు మావోయిస్టులు మృతి

ప్రజా గొంతుక డెస్క్ బీజాపూర్ జిల్లాలో బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులుచనిపోయారు .జిల్లాలోని తాళ్ల గూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఎన్ కౌంటర్ జరిగింది.కూంబింగ్ చేస్తున్న బలగాలకు మావోయిస్టులు ఎదురు పడ్డారు. భద్రతాబలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. కొన్ని గంటలపాటు మావోయిస్టులకు, భద్రతాబలగాలకు మధ్య కాల్పులు జరగడంతో ముగ్గురు మావోయిస్టులు నేలకొరిగారు. ఎన్ కౌంటర్ స్థలంలో ఆయుధాలు లభ్యమైనట్టు భద్రతాబలగాలు పేర్కొన్నాయి.





RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం06నవంబర్2025

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుండే కుమార్





బిజెపిపార్టీ రంగారెడ్డిజిల్లా ఓబీసీమోర్చా ప్రధానకార్యదర్శి కుండే.కుమార్ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన.. బండారి రాజు, కళ్యాణ మహోత్సవ వేడుకలో.. పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్ గౌడ్ పాల్గొనడం జరిగింది.. అనంతరం కుండే కుమార్ మాట్లాడుతూ.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో దంపత జీవితం ఆనందంగా కొనసాగాలని పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కుండే కుమార్ అభిమానులు.. పెద్ద ఎత్తున వివాహ కళ్యాణ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది

## సిఏ పరీక్షలో రోహిత్ విజయకేతనం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన యువకుడు భూపతి రోహిత్ చార్టర్డ్ అకౌంటెన్సీ (సిఏ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కుటుంబానికి, గ్రామానికి గౌరవం తెచ్చిపెట్టాడురోహిత్, తండ్రి ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తున్న భూపతి వీరన్న, కుమారుడు సాధారణ కుటుంబానికి చెందిన రోహిత్ కష్టపడి, పట్టుదలతో ఈ ప్రతిష్టాత్మకమైన సిఏ పరీక్షను పూర్తి చేశాడు ఈ విజయాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండలంలోని ఆర్యవైశ్య సంఘ నాయకులు, మండల ప్రజలు, రైతులు రోహిత్‌ను అభినందించారు కష్టజీవుల కుటుంబం నుంచి సిఏ స్థాయికి ఎదిగిన రోహిత్ యువతకు ఆదర్శమని స్థానికులు అభిప్రాయపడ్డారు



## సుగుణ పౌల్ట్రీ ఫారమ్ వద్ద గ్రామస్తుల నిరసన.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 05: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పోతులబోగూడ సుగుణ పౌల్ట్రీ ఫారమ్ నుండి వెలువడే తీవ్ర దుర్వాసనతో బాధపడుతున్న పొతులబోడుగుడ గ్రామస్తులు, ఈ ఫారమ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున ధర్నా చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఈ యూనిట్ వల్ల పర్యావరణ మాటుపడుతోందని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిందని నిరసనకారులు ఆరోపించారు.ప్రధాన అంశాలు:దుర్వాసనతో దినచర్యలు భగ్గమయ్యాయి: ఫారమ్ వల్ల రోజంతా కుళ్ళిన మాంసం, వ్యర్థాల వాసన వ్యాపిస్తుందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.వ్యవసాయానికి హాని: ఫీడ్ ఫ్యాక్టరీ వల్ల నేల, నీటి వనరులు కలుషితమవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ చర్య కోసం కోరిక: ఫారమ్‌ను గ్రామం నుండి 5 కిలోమీటర్ల దూరంలోకి తరలించాలని, లేకుంటే దాన్ని మూసివేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

## ప్రతి అడుగు ప్రజల కోసమే.



స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 05: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన యువ నాయకుడు భాస్కర్ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేసి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. పార్టీలకు అతీతంగా, కులమాతాలకు అతీతంగా, 24/7 గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు.



## మహేశ్వరం మండల పరిధిలోని పలు గ్రామాలలో కుండపోత వర్షం



మహేశ్వరం మండల కేంద్రంలో ముంపు ప్రాంతాలలో పర్యటించిన మాజీమంత్రి(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో పలు గ్రామాలలో ఉదయం 6 గంటలకే వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. నిన్న కురిసిన భారీ వర్షానికి జలమయమైన రామ్ చంద్రగూడ, మరియు పలు విద్యాలయాల పరిశీలన.. చెరువు అలుగు నీళ్లను ఊర్లోకి రాకుండా నాళాలు నిర్మించి బయటికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..నాళాలు బురదతో కూరుకు పోవడంతో "కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో" భారీగా చేరిన వర్షపు నీళ్లు.. దగ్గరుండి జేసీబీ ల సహాయంతో కూరుకుపోయిన బురదను శుభ్రం చేయించిన ఎమ్మెల్యే ..సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- ఈ హఠాత్పరిణామానికి చింతిస్తూ ముందెన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించాలని కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడనన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## హాలియా బిడ్జి పై ఉన్న గుంతల మరమ్మతుల పనులను తక్షణమే పూర్తి చేయాలి.బి ఎస్ పి డిమాండ్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:05 జెడ్చర్ల వరకు కోదాడ వెళ్లే ప్రధాన రహదారి పై హాలియా నుండి ఇబ్రహీంపేట మధ్య ప్రవహిస్తున్న వాగుపై బ్రిడ్జిపై ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి,ఈ బ్రిడ్జిని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రావులపాటి రవిశంకర్ పరిశీలించి వంతెన నిర్మాణం వెడల్పు తక్కువగా ఉండటం వలన బ్రిడ్జిపై గుంతలు తప్పియ పోయి ఎదురుగా వచ్చిన వాహనాలు ప్రమాదము జరగడం లేదా గుంతలో దిగబడిన వాహనాలను వెనకనుండి వచ్చే వాహనాలు డీ కొట్టే ప్రమాదంతో ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి బ్రిడ్జిపై ఉన్న గుంతల మరమ్మతుల పనులను పూర్తిచేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు జిల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గం సమత ప్రకాష్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:) జూబ్లీహిల్స్ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా.. నియోజకవర్గం మహిళలు పాల్గొని గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సమత ప్రకాష్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో ఉచిత బస్ తో పాటు 500 కే గ్యాస్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 సంవత్సరాల నుండి నిరుద్యోగులకు జాబులు ఇస్తామని ఇవ్వలేకపోయింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హుల అందరికీ ఉద్యోగాలు అందించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందంటూ.. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ప్రజలకు తెలియజేశారు

## సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే నీట మునిగిన మహేశ్వరం శ్రీరాములు యాదవ్



సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే నీట మునిగిన మహేశ్వరం మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు అగ్నిమాపక కేంద్రం - శ్రీరాములు అందెలచెరువులు, కుంటలు, కాలువలు మాయం అవుతున్న పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులు - శ్రీరాములు అందెల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కురిసినటువంటి భారీ వర్షాలకు రామచంద్ర గూడెం లోని చెరువుకు గండిపడడంతో గ్రామంలోకి నీరు భారీగా పోటెత్తడం ఇళ్లలోకి నీరు చేరి భయాందోళనకు గురయ్యారు అలాగే కస్తూర్బా బాలికల పాఠశాల, మోడల్ స్కూల్ మరియు అగ్నిమాపక కేంద్రం లోకి వరద ముంచెత్తింది..విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు అట్టి స్థలాలకు చేరుకొని స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేవలం సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు...మహేశ్వరంలో అనేక చెరువులు, కుంటలు, కాలువలు మాయమవుతున్న తాను పట్టించుకోవడంలేదని తన హయాంలోనే మోడల్ స్కూల్ గాని, కస్తూర్బా పాఠశాల గాని, అగ్నిపాపక కేంద్రం గాని నిర్మించారని...కనీసం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించకుండా ఇట్టి స్థలాలలో ఈ నిర్మాణాలు పూర్తి చేశారని గుర్తు చేశారు. ప్రైవేట్ కంపెనీలకు ఎత్తు స్థలాలు కేటాయించి నిరుపేదలు చదువుకునే పాఠశాలలకు లోతట్టు ప్రాంతాలలో భూమిని కేటాయించడం, నిర్మాణం చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే హైడ్రా అధికారులు కూడా గ్రామాలలో పర్యటించి అన్యాక్రాంతం అవుతున్న చెరువులను, కాలువలను గుర్తించి ఇక్కడి ప్రజలకు మునుముందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా బిజెపి కార్యదర్శి యాదయ్య గౌడ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, ఉపాధ్యక్షులు చెన్నా రెడ్డి, నరసింహ, మండల కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రజాప్రతినిధులు సురేష్, శ్రీరాములు యాదవ్, రఘువీర్, జాపాల సుధాకర్, బీజేవైఎం నాయకులు దేవేందర్, సీనియర్ నాయకులు కాకి పరమేష్, పాండు నాయక్, గణేష్ నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి దిశగా జూబ్లీహిల్స్‌సిహెచ్‌యాదయ్య

జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 05:) జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని 10 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంలో.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 500 కు గ్యాస్ 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటివి మరెన్నో సంక్షేమ పథకాలు ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి దిశగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పేదలకు మరిన్ని అవకాశాలు కల్పించవచ్చని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తెలియజేశారు

## హనుమాన్ చాలీసా పారాయణం

### తో దద్దరిల్లిన లింగాపురంపాడు గ్రామం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ధర్మ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో 19వ మంగళవారం విజయవంతంగా లింగాపురంపాడు గ్రామంలో శ్రీ అభయఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం వందలాది మంది భక్తులతో రామనామా కీర్తనలతో మారుమోగిన లింగాపురం గ్రామమం.ఈ కార్యక్రమంలో విశేషంగా చర్ల మండల వికాస తరంగిణి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలను భక్తులకు అందజేశారు.భగవద్గీతలను అందజేసిన వికాస తరంగిణి కమిటీ సభ్యులను కోదండ రామాలయం కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలోదల్లి సత్యనారాయణ రెడ్డి,గోరింట్ల వెంకటేశ్వరరావు,బొంతు రాజ్యలక్ష్మి, మీసాల సరస్వతి,తాళ్లూరి వరలక్ష్మి, శేశెట్టి మంజుల,తోటపల్లి చంద్రకళ,మేరుగు విజయ,బొజ్జ రాధిక,గుమ్మల నరసింహారావు, వెంకటలక్ష్మి దంపతులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## లంబాడిలను రెచ్చగొట్టేలా అనుచిత

### వ్యాఖ్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ ఈ సమావేశానికి ఉద్దేశించి సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడిలపై కొంతమంది కావాలనీ రాజకీయంగా ఎదగాలనె దురుద్దేశంతో దృ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు ఇలా అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేస్తూ లంబాడీలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్న వారిపై ఇప్పటివరకు పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేయకపోవడం చాలా బాధకరమని చెప్పారు కులాల మధ్య గొడవలు సృష్టించే వాళ్లపై దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని చట్టాలలో ఉన్నప్పటికీ అలాంటి వారిపై కేసు నమోదు చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి విషయంపై పోలీస్ శాఖ వారు సమాధానం చెప్పాలని అన్నారు గిరిజన తెగల మధ్య ఇంతలా గొడవలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రేక్షక పాత్ర పోషించడం చాలా దారుణ మన్నారు, ఇరువైపులా ఉన్న గిరిజన సంఘ నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సరి కాదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి గిరిజన తేగల మధ్య ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఈ యొక్క సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ , కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు ను పరామర్శించిన సంపత్ మాధవ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 05 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు గతనెల 28న పరమపదించిన విషయం తెలిసిందే ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉద్యమకారులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి బుధవారం తన్నీరు హరీష్ రావు ను వారి నివాసంలో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో జీడిమెట్ల డివిజన్ నాయకులు కోరిమిళ్ల సంజీవ రెడ్డి అతనితో కలిసి పాల్గొన్నారు.

### మంత్రి కృష్ణారావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో

## పాల్గొన్న తుంగతుర్తి రవి, కర్రీ రాజేష్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరాయంగా ప్రచార యాత్ర కొనసాగిస్తూనే ఉంది. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రీ రాజేష్ లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలకు వీధులకు, కాలనీలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగినది. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం,ఇందిరమ్మ ఇండ్లు, నిరంతరాయంగా రేషన్ల కార్డు ఇవ్వడం ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించగలరని కోరుతున్నామన్నారు. ఇంకాఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ గౌడ్, పఠాన్, సుధాకర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 05 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీడిమెట్ల వాసులు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆద్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని హాబీబ్, ఫాతిమానగర్ లో ఇంటి ఇంటికి కల పత్రాలు పంచుతుప్రచారం చేస్తున్న బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు.

## జంగం రెడ్డి పల్లి గ్రామం శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజా కార్యక్రమం





గండీడ్ నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంశ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జంగం రెడ్డిపల్లిలో కార్తీక పౌర్ణమి శుభ సందర్భముగా విష్ణు సహస్రనామ పుష్పార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదుపరి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగినది ప్రతి సంవత్సరము కార్తీక మాసంలో దేవాలయంలో పౌర్ణమి రోజు విష్ణు సహస్రనామ పుష్పార్చన పూజా కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అందరూ పాల్గొనడం జరిగినది ఆలయ అర్చకులువెంకటేశ్వర చార్యులు తెలియజేయడం జరిగినది.




## అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం సమరసంకేతాలవుదాం

దమ్మపేట మండలంలో మాస్ లైన్ పార్టీలో చేరికలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం ప్రజా గొంతుక నవంబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా సుధాపల్లి,పాత చీపురుగూడెం,లంకలపల్లి,ఎర్రగుంపు గ్రామాలకు చెందిన కూరం ప్రసాద్,కొరస వెంకటేశ్వరావు,కొరస నాగమణి,సోడం వెంకటేశ్వరరావు,వగ్గేల రాజులు,పొట్ట నాగేశ్వరావు,వగెల ప్రసాద్,సోడెం నాగేశ్వరరావు,వగెల నరేష్ ల నాయకత్వంలో 50 కుటుంబాల వారు సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ లో చేరారు.వీరందరికీ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం,డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము.పార్టీ కండువాలు కప్పి సాదరంగాపార్టీ లోకి ఆహ్వానించటం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ.వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రజల కోసం ఈ దేశంలో ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో తమ ప్రాణాలర్పించారని అన్నారు.భారత దేశంలో వర్గ పీడన దోపిడీ కుల వ్యవస్థ,మతాలు,మూఢనమ్మకాలు,సాంఘిక,రాజకీయ,అసమానతలు,ఆర్థిక అంతరాలు పోవాలని రాయల సుభాష్ చంద్రబోస్,డివి కృష్ణ,ఏనుగు అప్పయ్య,బత్తుల వెంకటేశ్వరరావు కాచినపల్లి అమరవీరులు కామ్రేడ్ పొట్ల నరసయ్య, పూన్నెం లింగన్న దొరన్న బాటన్నలు ప్రజలను ఉద్యమకారులు గా తీర్చిదిద్ది ఎందరో కార్యకర్తలను ఉద్యమకారులుగా రాజకీయవేత్తలుగా తీర్చిదిద్ది ముందుకు నడిపించారన్నారు.ఆలాంటి ఎందరో అమరవీరుల వారసత్వాన్ని కొనసాగించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళులు అన్నారు.1976లో ఎమర్జెన్సీ కాలంలో ఇప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ పేరిట ఎంతోమంది నాయకులను హత్యలు చేసిందని అన్నారు.ఈ ప్రాంతంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజా పోరాటాలకు ఆకర్షితులై వీరందరూ పార్టీలో చేరడం జరిగిందని వారి సమస్యల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అర్హులైన అందరికీ అమలు చేయాలని ఇందిరమ్మ ఇళ్లను పేదలందరికీ ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని అన్నారు మండలంలోని గ్రామాల నుండి 50 కుటుంబాలు పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు.వారందరూ పార్టీ కుటుంబ సభ్యులు అని వారికి ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ ముందుండి వారిని అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు.నియంతృత్వ పాలక పార్టీల విధివిధానాలు నచ్చక వచ్చిన పేద ప్రజలకు విప్లవ పార్టీ అండగా ఉంటుందని నమ్మి వచ్చిన ప్రజలకి విప్లవ అభినందనలు తెలియజేశారు.ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పడాలని వారిని కోరారు.ప్రాంతంతో పాటు రాష్ట్రంలో పాలక పార్టీలు చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై మాస్ లైన్ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కురసం ముత్యాలరావు,పండూరి వీరబాబు,తామ రాముడు,కుంజ కాంతారావు, కేసరి వెంకటేష్,కొంద్రు లక్ష్మి,గంగాధర నాగమణి తదితరులు పాల్గొన్నా

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం06నవంబర్2025



## శివ నామస్మరణతో మార్మోగిన సంగెం "భీమలింగం"

అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ అధిక సంఖ్యలో హాజరైన భక్తులు వలిగొండ నవంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఉన్న భీమ లింగేశ్వర దేవస్థానం లో శివయ్యను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల భక్తులు బుధవారంశివయ్యను దర్శించుకున్నారు మహిళలు పెద్ద ఎత్తున హాజరై మూసీ నది తీరాన స్నానమాచరించి నదిలో కార్తీక దీపాలు వెలిగించారు కార్తీక పౌర్ణమి సందర్భంగా అర్చకులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులకుఎలాంటి ఇబ్బందులు జరగకుండా వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో నోముల జంగారెడ్డి బాతరాజు బాల నరసింహ,గ్రామ మాజీ సర్పంచి కీసర్ల రాంరెడ్డి సురకంటి వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్కాసుల కృష్ణ వరికుప్పల మల్లేశం బద్దం రాఘవేందర్ రెడ్డి మంద నరసింహ కందుల తానేష్ సురకంటి మురళీధర్ రెడ్డి ఉండాడి సత్యనారాయణ వాసుదేవారెడ్డి మల్లారెడ్డి శంకర్ యాదవ్ రామ్ చందర్ గిరిధర చారి,శ్రీకాంత్ రామాంజనేయులు నోముల మాధవరెడ్డి వరికుప్పల నరసింహ కరుణ్ రెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ నవంబర్ 05 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ - ఏ లో బుధవారం నూతన సంక్షేమ సంఘం సభ్యులు చింతల్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ నూతన సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ... సంక్షేమ సంఘాలు ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. అభివృద్ధి అనేది నిత్యం జరిగే ప్రక్రియని కాలనీలో ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించడంలో నూతన సంక్షేమ సంఘానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, చందు ముదిరాజ్, నూతన అధ్యక్షులు చంద్ర గౌడ్, ప్రధాన కార్యదర్శి రజాక్, ఉపాధ్యక్షులు వీరేష్ గౌడ్, అజ్మత్, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజలింగం గౌడ్, ఆంజనేయులు, కిషోర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోండి - కొత్తగూడ ఎస్ఐ రాజకుమార్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 05 నవంబర్ 2025.మహబూబాబాద్ జిల్లా , కొత్తగూడ మండలం ఎస్సై రాజ్ కుమార్ ఒక ప్రకటన తెలియజేశారు. మహబూబాద్ జిల్లాలోని కోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక మెగా స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని , ఈనెల అనగా 04 నవంబర్ 2025 నుండి 15 నవంబర్ 2025 వరకూ నిర్వహిస్తున్నారని, రాజీపడే కేసులు ఉంటే లోక్ అదాలత్ ద్వారా మీ సమస్యలు పరిష్కరించుకోవచ్చని , సమస్య పరిష్కరించుకొని సంతోషంగా ఉండాలని సూచించారు.



కొత్తగూడ మండలం చెందిన వ్యక్తులు ఎవరైనా ఉంటే , వారి సమస్యలు లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కరించుకోవచ్చని వివరించారు.



## మాగంటి సున్నితకు మద్దతుగా ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు జూబ్లీహిల్స్ బిహారీస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ మద్దతుగా గుర్రంపోడు మండల బి ఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు బి ఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు మాగంటి గోపీనాథ్ చేసిన సేవలను గుర్తు చేస్తూ సునీ తమని గెలిపించాలని కోరారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నాయకులు రాజేష్ రెడ్డి వేముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## డబిల్గూడ ప్రధానరహదారిగుంతల మయం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 05:)మహేశ్వరం మండలంలోని డబిల్ గూడ గ్రామ ప్రధాన రహదారి గుంతల మయమై గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో బీజేపీ మహేశ్వరం మండల శాఖ ఆధ్వర్యంలో,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ఉపేందర్ అధ్యక్షతన డబిల్ గూడ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ:-డబిల్ గూడ గ్రామంపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ కావాలనే మా గ్రామ రోడ్డు పనులను నిలిపివేశారు అని ఆరోపించారు. ముఖ్య అతిథి కుండే వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించకపోతే,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం మండలంలో ప్రతి చోట అడ్డుకుంటాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్,జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్,గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్,మంత్రి ముత్యం, గోపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ఉపాధ్యక్షులు రూప్ సింగ్, కంది శ్రీను, బొమ్మ దేవేందర్, కాసాని ఆనంద్, బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు, భారత్, మాధవ్, బొర్రా మహేష్, ప్రకాష్, దేవేందర్, జనార్ధన, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి-నల్లమోతు మోహన్‌రావు

ప్రజా గొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల కేంద్రంలో స్థానిక వాసవి ఫంక్షన్ హాల్ లో నవంబర్ ఆరో తేదీ గురువారం నాడు తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఉదయం 10 గంటలకు జరుగుతుంది ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు పాల్గొనచున్నారు ఈ మహాసభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వ్యవసాయం నేటి పరిస్థితులు సుదీర్ఘ చర్చ భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించుకోవడం జరుగుతుంది కావున మండలంలోని రైతు సోదరులు వ్యవసాయరంగ నిపుణులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు సలహాలు ఈ మహాసభకు అందించి జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు

## సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలి.. మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 05 నవంబర్ 2025.సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.. చెన్నారావుపేట మండలం , ఉప్పరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో 20 లక్షల రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన అన్నారు..గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన గ్రామాల్లో అభి వృద్ధి కుంటు పడిందని ఆయన అన్నారు..రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెల్తుందని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్, యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి, యువ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, కాసాని బాబు, రహిమోద్దీన్ ,ప్రభాకర్, సారయ్య , మోహన్ రెడ్డి, సారయ్య, కొమ్మాలు, కట్టయ్య, ఎల్లయ్య, స్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా భవన్ కాంగ్రెస్ పార్టీ రెక్కల కష్టం

కార్యాలయం చరిత్ర నియోజకవర్గ ప్రజానీకానికి తెలుసుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/5మా ఆస్తి మా హక్కు నినాదంతో కాంగ్రెస్ శ్రేణులు తెగించారు, తిరగబడ్డారు, స్వాధీనం చేసుకున్నారు పార్టీ కార్యాలయం స్వాధీనంపై అశ్వాపురం మండల కాంగ్రెస్ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ నందు నేడు ముఖ్య కార్యకర్తలు సమావేశం లో పార్టీ అధ్యక్షులు శ్రీ ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచీ గెలవగానే పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేయడానికి శ్రీకారం చుట్టిన ఘనత రేగాకాంతారావుది, ఆరోజుల్లో రేగాకాంతారావు అంటే ఎవరో తెలియని నిన్ను కార్యకర్తలు కష్టపడి గెలిపిస్తే అన్నం పెట్టినొడికి సున్నం పెట్టినట్లు కార్యకర్తల కష్టాన్ని, ఆస్తిని దోచుకోజూసిన పాపి కాంతారావు అని అన్నారు. పాలిచ్చిన తల్లి రొమ్ము పై తన్నినట్లు కాంగ్రెస్ పార్టీని విడిచి నాటి బిఆర్ఎస్లోకి వెళుతూ, పార్టీకి ప్రతీకగా ఉన్న మణుగూరు ఇందిరా భవన్‌ను సైతం తెలంగాణ భవన్ గా రంగులు మార్చి కబ్జా చేసిన ఘనుడు ఈ రేగ కాంతారావు అని చెపుతూ ఈ విషయం నియోజకవర్గ ప్రజలకు తెలిసిన సత్యమేనని అన్నారు. కార్యాలయం స్వాదీనం చేసుకునే విషయంలో కార్యకర్తల నిర్ణయం ముమ్మాటికీ సబబే అని అన్యాయంగా ఆక్రమించిన కార్యాలయాన్ని తిరిగి స్వాదీనం చేసుకోడానికి సరైన సమయంకోసం ఇన్నాళ్లు వేచిచూశారని, ఇప్పటికైనా తమ ఆస్తి తమకు దక్కినందుకు కార్యకర్తలు ఆనందంలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ను తిరిగి స్వాధీనం చేసుకుంటామని అప్పట్లో కాంగ్రెస్ పెద్దలు స్పష్టం చేశారని, అది కార్యకర్తలు నెరవేర్చారని చెపుతూ కార్యాలయ భవనం కాంగ్రెస్ పార్టీదే అనడానికి అన్ని ఆధారాలు ఉన్నాయని, ఇకనైనా మీ అహంకార మాటలు తగ్గించుకొని తప్పయిందని పక్కకి జరగడం మేలని, ఇది కాంగ్రెస్ శ్రేణుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమనీ, మీరు పెట్టే అక్రమకేసులకు మా కార్యకర్తలు భయపడతారని అనుకోవటం మీ అవివేకం ఈ విషయంలో ఎంతవరకు వెళ్ళడానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ లంకమల్ల కొండలరావు, గాదె వెంకటరెడ్డి, మాదినేని రాంబాబు, ఎక్కటి సత్యనారాయణ రెడ్డి, సబ్కా చిన వీరయ్య, కాకా రాములు, బచ్చు వెంకటరమణ, సోడి వెంకటేశ్వర్లు, తోట సత్యనారాయణ, కన్నెబోయిన నాగరాజు, బేతం బాబు, బొబ్బాల వీరన్న, వేముల విజయ్, మేకల అంజిబాబు, బూతం వెంకన్న, గొల్లపల్లి నరేష్, రావులపల్లి నరసింహారావు, ఎస్.కె.మోసీన్ కోలా శశికాంత్, షారుక్ పాషా, మారం మల్లిఖార్జున రావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మల్లాపూర్ డివిజన్ సమగ్రాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ

# లక్ష్యం : నెమలి అనిల్ కుమార్ఉప్పల్



ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గంలోనిమల్లాపూర్ డివిజన్, ఓల్డ్ మల్లాపూర్, ఎస్ వి నగర్ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని కాలనీలకుసిఎం నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగినది. కాలనీలలోని సిసి రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా చొరవ తీసుకొనిఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జి మందుముల పరమేశ్వర రెడ్డి సహకారం తో శరవేగంగా పనులు ప్రారంభించడం ఈ పనులన్నీ ఇంత త్వరగా మొదలుపెట్టడానికిగ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనీల్ కుమార్ చొరవ తీసుకొనిసిఎం నిధులతో పనులు ప్రారంభించారు. కాలనీలలో ఏర్పాటు కాబోతున్న సిసి రోడ్ల నాణ్యతను త్వరగా పనులు పూర్తికావడానికి ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనీల్ కుమార్ పరిశీలించారు. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా దారి నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీ వాసులు విన్నపం మేరకు నిధులు మంజూరు మంజూరు చేయడమే కాకుండా సిసి రోడ్ల పనులు ప్రారంభించి ఆ పనులు వేగవంతం కావడానికి అధికారులకు హితోపదేశం చేయడం జరిగినది. ఇంత త్వరగా పనులు జరగడానికి సహకరించిన నెమలి అనిల్ కుమార్ కు కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు, శ్రేయోభిలాషులు ,యువకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ ని గెలిపిద్దాం.. డా"కొమ్ము అశోక్, సొదాని భూమన్న యాదవ్

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఎర్రగడ్డ : హైదరాబాద్.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాదవ ముద్దుబిడ్డ వల్లాల నవీన్ యాదవ్ గెలుపు కోరకు ఎర్రగడ్డ క్యాంపెనింగ్ లో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం, వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సొధాని భూమన్న యాదవ్ లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు వల్లాల నవీన్ యాదవ్ అహర్నిశలు పేదల కోసం పడి తపించే మహనీయుడు, ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు, నిరుపేదల అభివృద్ధికి కృషి చేస్తూ, కష్టం వచ్చిందంటే అండగా ఉంటూ, అన్న అంటే నేనున్నాను అంటూ ఆదుకునే మంచి మనసున్న మహా నాయకుడు కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు అందరూ కలిసి వల్లాల నవీన్ యాదవ్ కి కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా టికెట్ ఇవ్వడం చాల సంతోషంగా ఉంది అంటూ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. నవీన్ యాదవ్ చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ తన వారు అనుకునే మనసున్న మంచి నాయకుడు నవీన్ యాదవ్ గెలుపుకోరకు జూబ్లీహిల్స్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలి అన్నారు.

## నీలాద్రి ఆలయానికి గుడిగంట అందించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ బాలాజీ....అభినందించిన ఆలయ చైర్మన్ నరసింహారావు, డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలంలో ఉన్న నీలాద్రిశ్వర స్వామి ఆలయానికి ఖమ్మం ట్రాఫిక్ కానిస్టేబుల్, సుదీర్ఘకాలం తల్లాడలో విధులు నిర్వహించిన బానోతు బాలాజీ గుడిగంట బహూకరించారు. ఈ మేరకు బుధవారం ఆలయ నిర్వాహకులకు గంటను అందించారు. సుమారు నాలుగు న్నర కేజీలు బరువు గల గంటను ఆయన అందించారు. ఆలయ కమిటీ ఈవో, ఆలయ చైర్మన్ నరసింహారావు సమక్షంలో ఆయన గుడిగంటను గుడికి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలాజీని ఆలయ చైర్మన్ నరసింహారావు, తల్లాడ మండల నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి అభినందించారు. ఆలయానికి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మానవ జన్మకు సార్థకత ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని గంటను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# తిరుమలపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంప్రారంభం



జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలపూర్ (పి.డి) గ్రామంలో బుధవారం రోజు రైతు పరస్పర సహకార సంఘం ప్రయివేటు లి.కంపెనీ (మాక్స్) మరియు ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చందొలి పి.ఏ.సి.ఎస్,చైర్మన్,గందే వెంకట మాధవరావు. అనంతరం ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యత కలిగిన ధాన్యంమార్కెట్ కు తీసుకోచ్చి నిర్వాహకులకు సహకరించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ సందర్భంగా ఎరవేని రమేష్ మాట్లాడుతూ తిరుమలపురం గ్రామంలో వేసవి కాలం పంట వరి అధిక దిగుబడి సాధించి 752 బస్తాలు విక్రయించిన గ్రామ ఆదర్శ యువ రైతు మస్కం ఆంజనేయులును సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ ఆదర్శ రైతును ఆదర్శంగా తీసుకొని యువ రైతులు మరింత అధిక దిగుబడులు సాధించాలని కోరారు. సంస్థ అభివృద్ధికి విశేషకృషి చేసినరైతులకు ఈ సందర్భంగా శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ గాదె హన్మాండ్లు,వైస్ చైర్మన్ శేక్. బాబూమియా, క్యాషియర్ వుస్కెమల్ల లచ్చయ్య, నంచర్ల ప్యాక్స్ డైరెక్టర్లు క్యాతం రవీందర్ రెడ్డి,బైన అంజయ్య,దాసరి లింగయ్య, తాజా మాజీ సర్పంచ్లు ఎరవేని రమేష్, కొస్న హన్మంత రెడ్డి, సంస్థ డైరెక్టర్లు,సభ్యులురైతులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పట్టణంలో వైన్ షాపులు బెల్ట్ షాపులు

# తొలగించాలని భాజపా డిమాండ్



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు ఈరోజు భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో వైరా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఆపతి వెంకటరామారావు కిరణ్ గౌడ్ భాజపా నాయకులు వినతిపత్రం సమర్పణ జరిగింది.తల్లాడ సెంటర్ నుండి మల్లారం వైపు వెళ్లే ప్రధాన రోడ్డులో రెండు పాఠశాలలు, ఒక కళాశాల, ఒక అటవీ శాఖ కార్యాలయం, ఒక కంటి ఆసుపత్రి, ఒక విద్యుత్ కార్యాలయం మరియు అనేక నివాస గృహాలు ఉన్నాయి. ఈ రహదారి రోజూ వందలాది మంది ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగించే అత్యంత రద్దీ ప్రాంతం.ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ వైన్ షాప్ మరియు దానికి అనుబంధంగా పనిచేస్తున్న 7 నుండి 8 బెల్ట్ షాపులు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. తాగుబోతులు ప్రతిరోజూ ఆ ప్రాంతంలో తాగి సంచరిస్తూ మహిళలకు, విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల పిల్లలు ఈ వైన్ షాపులను ల్యాండ్‌మార్క్‌లుగా చూపిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడడం, తాము కూడా ఆ డ్రింక్ కావాలని అడగడం వంటి ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని తల్లిదండ్రులు బాధ వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు గారు, కిరణ్ గౌడ్ గారు కలిసి వైరా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి, హౌస్ ఆఫీసర్ గారిని కలసి ఆ ప్రాంతంలో ఉన్న వైన్ షాపు మరియు దానికి అనుబంధ బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు.ఈ విషయంపై హౌస్ ఆఫీసర్ గారు స్పందిస్తూ, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# ప్రేమ జంట కులంతార వివాహం రక్షణ కావాలంటూ వేడుకలు



జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్క పల్లి గ్రామం లో కులాంతర వివాహం చేసుకున్నదని కన్నెర్ర చేసి కూతుర్నే మోసం చేసి కిడ్నాప్ చేసే కుట్రను తల్లిదండ్రులే తెరలేపిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది ఈ తరుణంలో పోలీసులకు ఆశ్రయించి తల్లిదండ్రులతో ప్రాణ భయం ఉందని వారిపై అమ్మాయి కేసు పెట్టిన ఉవంతం జగిత్యాల జిల్లాలో సమాచారం సంచలనంగా మారింది. బాధిరాలు మద్రి ప్రియాంక కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి వెల్గటూర్ మండలం రాజక్క పల్లి గ్రామానికి చెందిన మద్రి రాకేష్ పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలానికి చెందిన ప్రియాంక ఇరువురు ప్రేమించుకున్నారు ఆరు సంవత్సరాల నుంచి వీరి ప్రేమ ప్రయాణం కొనసాగింది. కులాంతర వివాహం కావడంతో ప్రేమ పెళ్లిని అమ్మాయి తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారు. అయినా రాకేష్ పైన ఉన్న ప్రేమను చంపుకోలేక తల్లిదండ్రులను ఎదిరించి జులై 27 న ప్రియాంక రాకేష్ ను పెళ్లి చేసుకుంది అనంతరం ఇద్దరు రాజక్క పల్లిలో అత్తవారింట్లో కాపురం పెట్టారు. ఇలా కొంతకాలం సాగింది ఇంతలోనే అమ్మాయి తల్లిదండ్రులు మరో కుట్రను తెర లేపారు కూతురుకు ఫోన్ చేయడం ప్రారంభించారు.ఇక తల్లి పదేపదే ఫోన్ చేయడంతో కూతురు కరిగిపోయి తల్లితో ఫోన్లో మాట్లాడడం ప్రారంభించింది సోమవారం తనకు ఆరోగ్యం బాలేక జగిత్యాల పోతున్నట్లు తల్లితో కూతురు చెప్పింది దీనితో కూతురుతో కలిసి తల్లి కూడా జగిత్యాల వెళ్లి హాస్పటల్లో చూపించుకున్నారు ఆ తరుణంలోని ప్రియాంకను బలవంతంగా కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు స్థానికుల సహకారంతో ప్రియాంక వారి నుంచి బయటపడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన తల్లిదండ్రులు కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని వారిపై వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది కులాంతర వివాహం చేసుకున్న తనకు తన భర్తకు పుట్టింటి వారి నుంచి ప్రాణాపాయం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# నవంబర్ 9న జిఎంపిఎస్ 3వ జిల్లా మహాసభ జయప్రదం చేయండి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) 05 నవంబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లామూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.గొల్లకురుమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని,జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ తెలిపారు. నవంబర్ 9 న , నర్సంపేట పట్టణం లో పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమాన్ని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘంటజి ఎం పి ఎస్ ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, గొల్ల కురుమల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వృత్తి రీత్యా గొల్ల కురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు, తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు, ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోయిన నాగరాజు, జక్క రవి, కాసాని ఎర్రన్న, మల్లయ్య, కాసాని సుధాకర్, జక్క వెంకన్న, వడగండ్ల చిన్నరాజు, తోగరు కుమార్, రాజు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యం గా మసున రవికుమార్

జూబ్లీహిల్స్ లో భారీ మెజార్టీతో గెలుస్తాం నల్లంకి ధనరాజ్ గౌడ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 05:) జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా యూసుఫ్ గూడ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు జూబ్లీ హిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా పర్యటించి ప్రచారం చేసిన. చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మసున రవికుమార్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ , ఎస్ సి సెల్ అధ్యక్షులు సంతోష్ కుమార్,సరూర్ నగర్ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలీ, జిల్లా నాయకులు హబీబ్,మహిళా నాయకురాలు రవళి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం06నవంబర్2025



## ఐదవ రోజుతో ముగిసిన బీసీ నాయకుల రిలే నిరాహార దీక్ష

జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారంతో ఐదు రోజుల రిలే నిరాహార దీక్ష విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ముగించారు. అనంతరం బీసీ నాయకులు అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ మాట్లాడుతూ పెగడపల్లి మండలంలోని రిలే నిరాహార దీక్షకు పార్టీలకు అతీతంగా సహకరించిన బీసీ కుల బాంధవులకు నాయకులకు కుల సంఘాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ బిసి రిజర్వేషన్ 60% ఉన్నప్పటికీ 42% ఇస్తామని ఇవ్వకుండా బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అయితే మా రిజర్వేషన్ మాకు అచ్చేంత వరకు మా పోరాటం ఆగదని ఈరోజు చేపట్టిన కార్యక్రమం కేవలం ఆరంభం మాత్రమే అని ముందు ముందు జరగబోయే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని ఎవరైతే బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారో వారిని రాబోయే రోజుల్లో బొంద పెడతామని మా రిజర్వేషన్ల పైన ఎవడో పెత్తనం చేస్తే ఊరుకునేది లేదని డిమాండ్ చేస్తూ ఇకనుండి అయినా బీసీలమంతా ఒకటై కొట్లాడి విద్య వైద్యం ఉద్యోగం స్థానిక స్థలాల్లో మన వాటా మనకొచ్చేంత వరకు పోరాటం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గర్వంద శేఖర్ గౌడ్, ఉప్పు రవి బండారి బీరయ్య ముల్క రాజేశం చిందం తిరుపతి పుల్కం జలపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగల శ్రీనివాస్ బుర్ర రాములు గౌడ్ సురకంటి సత్తిరెడ్డి ఆకుల విష్ణు కడారి తిరుపతి ఎలగొండ కృష్ణ హరి పూసాల తిరుపతి తడగొండ రాజు చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్ బొడ్డు రమేష్ కుంచె రాజేందర్ బిజెపి నాయకులు కొత్తూరి బాబు పెద్ది బీరయ్య గురిజల రాజిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు కాసెట్టి వీరేశం బిసి కుల సంఘాల నాయకులు తోట మల్లయ్య బైర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఆదర్శంగా బీజేపీ నాయకుల చేతుల మీదుగా పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ నేరెళ్ల గ్రామంలో మానవతా విలువలను నిలబెట్టుకుంటూ, పేద కుటుంబానికి బీజేపీ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. మామిడిపెల్లి మల్లవ్వ ముగ్గురు కూతుర్లలో రెండో కుమార్తె వివాహం సందర్భంగా, వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తు నేరెళ్ల గోవింద్ పల్లె బీజేపీ తరఫున రూ.11,000/- అందజేయడం జరిగింది. స్థానిక బిజెపి నాయకులు దామెరా రామ్ సుధాకర్ రావు వీరి కుటుంబ పరిస్థితుల్లను తెలపడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి లినల్లవెల్లి సుజన్ రెడ్డి 5000/- పంపడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ లిసుజన్ రెడ్డిసమాజములో అర్థిక ఇబ్బందులు ఎదురుకొంటున్నా కుటుంబాలకు సహాయం చేయడం మన బాధ్యత. బీజేపీ ఎల్లప్పుడూ ప్రజలతో, ప్రజల కోసం నిలుస్తుంది. నేరెళ్లలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపజేస్తాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:బీజేపీ జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్,ధర్మపురి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్,ధర్మపురి మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి,సామల మధుకర్, కొల రామన్న, వేముల రమేష్, తోగిటి సంతోష్, కోడిగంటి కిరణ్,చిపిరిశెట్టి శంకర్, ఇప్ప మహేష్, కోరుట్ల వెంకటేష్,బొమ్మిడి సుమన్, ఓజ్జల రాజేష్, గొట్టే ఎలందర్, గొట్టే కౌశిక్, గొల్లపెల్లి సాయి, ఇందయ్య సంజయ్ పాల్గొన్నారు



## చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం..

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక: కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో కార్య నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారి బ్రహ్మశ్రీ చెప్పేల సతీష్ శర్మ గారు సామూహిక సత్యనారాయణ వ్రతం జరిపించారు ఇట్టి మహత్తర కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ,ఈ కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి అరుణ్ రెడ్డి ఏదునూరి నరేష్ తదితరులు భక్త మహాశయులు పాల్గొన్నారు..

## ప్రభు కు గౌరవ డాక్టరేట్ రావడం అభినందనీయం జమ్మికుంటలో నిత్య జనగణమన రూపకర్త పింగళి ప్రశాంత్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ నగరంలో ఏసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు జమ్మికుంట మండలం అంబాల ప్రభాకర్ (ప్రభు) కు సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం అభినందనీయం ఈ సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిత్య జనగణమన రూపకర్త, ఖాజీపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పింగళి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈయన సొంత లాభం కొంత మానుకొని, పొరుగు వారికి సహాయ పదవోయ్ అన్న విధానంగా ఎప్పుడూ నవ్వుతూ తనకు ఏ కష్టం వచ్చిన ఇబ్బందులు కనిపించకుండా ఉంటూ ఎప్పుడైన, ఎవరికైనా అవసరం, ఆపద వచ్చిందంటే తానున్నానంటూ ఉడతా భక్తిగా ఏదో రకమైన సహాయం చేస్తూ పోతూనే ఉంటాడు, సమాజంలో ప్రతి సమస్య తన దృష్టికి వస్తె తన వంతు ప్రయత్నం చేస్తూ, నాకు తెలిసి దశాబ్దా కాలంగా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూన్న ఆయన్ని గమనించాలని, హీ ఇస్ కైండ్ హార్టెడ్ పర్సన్.ఇస్ బ్రాడ్ మైండెడ్, ఐ పౌండ్ ఆఫ్ యు అంటూ అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు యం. డి నసీరుద్దీన్, అన్వర్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 26న హలో మాల చలో ఢిల్లీ సభను విజయవంతం చేద్దాం.. డా "మహేందర్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి :-జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగబోయే భారీ బహిరంగ సభలో పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, %౦ఓ% రిజర్వేషన్ల శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి, దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పున సమీక్షించాలి అని, ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకురావాలని, ఇంకా ఎస్సీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి జాతీయస్థాయిలో ఢిల్లీలోని జంతర్ మంతర వద్ద భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనిఅని సామాజిక సేవకుడు, దళిత రత్న అవార్డు గ్రహీత జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అల్లిబిల్లి మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగే భారీ బహిరంగ సభ సంబంధించిన పోస్టర్నుఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా హలో మాల చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించడం జరిగినది .అనంతరం డా "అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూహలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సభకు అధిక సంఖ్యలో మాలలు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అద్దంకి సైన్యం యువసేన గార ఉపేందర్ రాష్ట్ర సీనియర్ నాయకులు,బి అజయ్ కుమార్, గోడిశాల నవీన్, బేతమల్ల రామచందర్, కె. నరేష్ తదితరులు పాల్గొన్నారు




## సిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పైన అవగాహన కార్యక్రమం

జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాగొల్లపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో సి ఎఫ్ ఎల్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పైన అవగాహనా కార్యక్రమం ( సెంటర్ ఫర్ ఫైనాన్స్ లీటరసి ) వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పైన అవగాహనా కార్యక్రమం నీర్వహించడం జరిగింది అపరిచిత వ్యక్తులు కాల్ చెసి (ఓటీపీ ) చెప్పు మన్నప్పుడు ఓటీపీ లు చెప్పవద్దు మరియు అప్లికేషన్ ఫైల్స్ మరియు మెసేజ్ మరియు మెయిల్స్ కు స్పందించ వద్దు అని సూచించారు మరియు ఎవరు అయినా సైబర్ క్రైమ్ కు గురిఅయిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయాలి అని సూచించారు ఈ కార్యక్రమం లో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రమేష్ మరియు వెంకటేష్. విజయ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఈనెల తొమ్మిదిన నిర్వహించే కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:05 ఈ నెల 9న రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సంజీవయ్య పార్కులు జరగబోయే కార్తిక వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ గౌడ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ (గోపా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరగబోయే కార్తీక వనభోజన కార్యక్రమం గౌడ సమాజ ఐక్యతకు,సాంస్కృతిక పరంపరలకు ప్రతీకగా నిలవాలని జిల్లా నుండి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ గా పాలకూరి యాదగిరి గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా కొల్లు బాలకృష్ణ గౌడ్,పెద్ది రమేష్ గౌడ్,ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కట్టంగూరి శ్రీను గౌడ్ లను కమిటీ కార్యవర్గం లోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.కమిటీ సమావేశంలో సభ్యత్వ విస్తరణ కార్యక్రమం కొత్త సభ్యుల చేరికల పురోగతి,యువత భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.అలాగే 2026 క్యాలెండర్ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని క్వాలిటీ తో క్యాలెండర్ తీసుకు వచ్చే విదంగా కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి పోలగాని వెంకటేశ్వర్లు గౌడ్, గోపా నల్గొండ టౌన్ అధ్యక్షులు బోయపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, వట్టికూటి గురుమూర్తి గౌడ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు పంతంగి కరుణాకర్ గౌడ్,సభ్యులు పెద్ది రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనా లో ప్రభుత్వ అధికారులు ఉంటారా

మహమ్మదాబాద్ నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మాదాబాద్ మండల బీజేపీ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహులు మాట్లాడుతూ ప్రజా పాలనా పేరుతో ప్రభుత్వ అధికారులకు అవినీతి మరకలు అంటిస్తూ. నాయకులు అనేక అక్రమాలకు దారి తీస్తున్న ప్రజలు పిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడు లేదు అని అన్నారు.ఇప్పటికే చాలా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు. ఇండ్లు నిర్మించిన ప్రాంతాలకు కూడా రైతు భరోసా ఇవ్వడం. ప్రజా పాలనకు నిదర్శనం అని అన్నారు.జిల్లా నాయకుడు కృష్ణ మాట్లాడుతూమండల పరిధిలో ఉన్నా 22 గ్రామాల్లో ఉన్నా.. అగ్రికల్చర్.. వ్యవసాయతర భూమి ఎదో ఆర్ టి ఐ ద్వారా అడగాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.. అన్ని బీజేపీ అనుబంధ కమిటీలు వెంటనే వేయాలని రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలకూ న్యాయం చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో. ప్రధాన కార్యదర్శి లు. నవీన్. పవన్. శ్రీను. ఉప అధ్యక్షులు. మైబు ఆంజనేయులు.కిసాన్ మోర్చా అధ్యక్షులు. చావుదరి శ్రీను. అనంతయ్య. బీజేవైఎం అధ్యక్షులు. హరి ప్రసాద్.బూత్ అధ్యక్షులు. నరేష్. కృష్ణ. మైబు. హన్మంతు.నరేష్.గణేష్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## దొంగను చాకచక్యంగా పట్టుకున్న జమ్మికుంట పోలీసులు




ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు వరుస దొంగతనాలు చేపట్టిన దొంగ అరెస్ట్ పోలీస్ సిబ్బందులను అభినందించిన హుజురాబాద్ ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ జమ్మికుంట పట్టణంలో కె. రామకృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, జమ్మికుంట తన సిబ్బందితో కలిసి మోతుకులగూడెం గ్రామ శివారు ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, ఒక ఆటో నంబర్ టిజి 25 టి 0229 అనుమానాస్పదంగా కనిపించగా, దాంతో ఆ ఆటోను ఆపి తనిఖీ చేయగా, ఆటో లోపల ఎరుపు రంగు గడ్డపార పై భాగంలో కట్టి వున్నది. దాని పై అనుమానం రావడంతో, డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించగా, అతను తన పేరు సోమ సారయ్య.జమ్మికుంట నివాసి అని తెలిపాడు. తండ్రి రాజయ్య ఆటో డ్రైవర్, హౌసింగ్ బోర్డు కాలనీ,అతనిని వివరించగా తాను 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్యమ్మను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష పడిందని, సుమారు 15 సంవత్సరాలు జైలులో శిక్ష అనుభవించినట్లు చెప్పాడు. జైల్లో ఉన్న సమయంలో కొంతమంది దొంగలతో పరిచయం ఏర్పడి. వారివద్ద నుండి దొంగతనాలు చేసి సులభంగా డబ్బు సంపాదించవచ్చని నేర్చుకున్నట్లు తెలిపాడు. జైలు నుండి విడుదలైన అనంతరం, జీవనోపాధి కోసం ఒక ప్యాసింజర్ ఆటో కొనుగోలు చేసి, దానిని నడుపుతూ ఆదాయం తక్కువగా ఉండటంతో, సులువైన మార్గంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. తన ఆటోలో గడ్డపారను ఎల్లప్పుడూ ఉంచుకొని, రాత్రి సమయాల్లో పాపులను లక్ష్యంగా తీసుకొని దొంగతనాలు చేసినట్లు తెలిపాడు.అతడు చేసిన నేరాలు మొదటి నేరం-ధర్మారం గ్రామంలో ఉన్న ఒక ఇంటిలో తలుపు తాళం విరగగొట్టి అక్రమంగా ప్రవేశించి. ఇంటిలోపల ఉన్న ఇనుప అల్మరా (సఫ్) తాళం కూడా ఎరగగొట్టి, దానిలో నుండి సుమారు 4 తులం బంగారం మరియు నగదు రూ.20,000/- దొంగతనం చేసినాను అనంతరం, ఆ తులం బంగారాన్ని హన్మకొండ బస్ స్టాండు వద్ద ఒక తెలియని వ్యక్తికి ఆమ్మి సొమ్ము చేసి కొన్నాను.కల్యాణ్ జువెల్లర్స్, జమ్మికుంట,షాపు షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి, 2 కిలోల వెండి ఆభరణాలు మరియు 2 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు తెలిపాడు. ఆ బంగారాన్ని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తికి అమ్మి సొమ్మును ఖర్చు చేసుకున్నాడు. వెండి వస్తువులలో కొంత భాగాన్ని హన్మకొండలో అమ్మి. మిగిలిన వాటిని తన వద్ద ఉంచుకున్నట్లు తెలిపాడు. కొండూరు కాంప్లెక్సలోని కిరాణా దుకాణం షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి రూ.20,000 నగదు దొంగతనం చేశాడు.స్కూల్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి ఒక ల్యాప్టాప్ బ్యాగ్ దొంగతనం చేశాడు. తర్వాత స్కూల్ పక్కన ఉన్న చిన్న పాపుల డోర్లు కూడా పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించాడు కానీ విలువైన వస్తువులు లేకపోవడంతో అక్కడినుండి తన ఆటోలో హన్మకొండకు పారిపోయాడు. తర్వాత బ్యాగ్ ఓపెన్ చేయగా అందులో ల్యాప్టాప్ లేకపోవడంతో ఖాళీ బ్యాగ్ను అవసరానికి ఉంచుకున్నాడు.అట్టి నల్ల రంగు ఖాళీ బ్యాగ్ను పోలీసులకు అప్పగించగా, వారు స్వాధీనంలోకి తీసుకున్నారు..ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ అండ్ వర్క్స్, కొండూరు కాంప్లెక్స్,జమ్మికుంటలోని డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ వద్దకు వెళ్లి, షట్టర్ తాళం విరగగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనానికి ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో ప్రజలు అక్కడ సంచరిస్తుండటంతో, రాత్రి సుమారు 3.00 గంటల సమయంలో అక్కడి నుండి ఎస్.ఎల్.ఎస్. జువెల్లరీ షాప్ వద్దకి వెళ్లి షట్టర్ లిస్ట్ చేసి అందులో నుండి 5 గ్రాముల ముక్కు పుడకలు దొంగ తనము చేసుకొని అక్కడి నుండి అదే రాత్రి హన్మకొండ కు పారిపోయాడు.పోలీస్ వారు నేరస్థుడి నుండి 1.535 కిలో గ్రాము లా వెండి వస్తువులు, 5 గ్రాముల బంగారు ముక్కు పుడకలు మరియు 38,500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

## క్రిమిసంహారక మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమ్ రాజు పల్లి గ్రామానికి చెందిన సింగారపు చిన్న మల్లయ్య తండ్రి ధర్మయ్య వయసు 81.సంవత్సరాలు కులం.యాదవ అనునతడు గత నాలుగు సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు.ఎన్ని ఆస్పత్తులు తిరిగిన నయం కాలేదు. తనకున్న ఈ క్యాన్సర్ వ్యాధి నయం కాదని తెలిసి, చికిత్స వలన కలిగే బాధలు భరించలేక జీవితంపై విరక్తి చెంది తేదీ.17.10. 2025 రోజున తన ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, అతనిని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుండి కరీంనగర్ సన్ షైన్ ఆసుపత్రికి తరువాత మెరుగైన చికిత్స గురించి సికింద్రాబాద్ లోని గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించినాడు. అతని యొక్క కుమారుడైన సింగారపు తిరుపతి యొక్క ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

## వైభవంగా శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు




ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం లో ప్రత్యేక పూజలు అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఇల్లందకుంట సత్రంలో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, ప్రత్యేక పూజలు 27 జంటలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.పరమ పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రం నందు శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు వైభవంగా జరిగాయి. లోక కల్యాణం, ప్రజల శ్రేయస్సు కాంక్షిస్తూ భక్తులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్తీక మాసంలో సత్యనారాయణ వ్రతం ఆచరించడం వలన అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని విశ్వాసం.ఈ నేపథ్యంలో సామూహిక వ్రతాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సంస్థను అధ్యక్షులు కాసం నాగరాజు, సభ్యులు గుండా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సుద్దాల శ్రీనివాస్,కండెం వేణు, చీరాల శ్రీనివాస్, గుడివాడ సతీష్, మాడిశెట్టి రాంబాబు, కొమురవెల్లి శివకుమార్, తమ్మిశెట్టి సామమూర్తి, గౌరిశెట్టి రామమూర్తి, గంగిశెట్టి శ్రీనివాస్, గంగిశెట్టి రవీందర్, ప్రభాకర్, చందా మహేందర్, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## లిడ్ క్యాప్ తెరిచి చర్మకారులను ఆదుకోండి

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కుమార్ మాదిగ ఆనాడు గ్రామాలలో జంతువులు చనిపోతే ఆ ఊరిలో అంటూ వ్యాధులు సోకకుండా ఊరి బయటకు తీసుకువచ్చి స్వచ్ఛభారత్ ను ప్రారంభించి. చర్మాన్ని వలచి శుద్ధిచేసి సమాజానికి అవసరమైన డప్పుబితప్పేట వస్తువులను అందించి మనిషి వినోదం చావులోనూ. సంగీతం కనిపెట్టి సంగీత విద్వాంసుడిగా శాస్త్రవేత్తగామనిషి ధరించే బెల్టుల నుంచి రాకెట్ లో ఉపయోగించే బెల్టుల వరకు కనుక్కున్న చరిత్ర చర్మకారులదనిఆయన కొనియాడారు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో 1972లో లిడ్ క్యాప్ ను స్థాపించి దేశంలో చర్మకారుల జీవితంలో వెలుగులు నింపిన ఘనత ఇందిరా గాంధీకి దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు జమ్మికుంటలో మూసివేసిన లిడ్ క్యాప్ ను వెంటనే తెరిపించాలని చర్మకారులు చేపట్టబోయే చర్మకారుల చైతన్య యాత్రకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు

## మద్దూరు రామాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు.







(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:05::మద్దూరు న్యూస్::కార్తీక పౌర్ణమి సందర్భంగా, మండల పరిధిలోని రామాలయ దేవాలయంలో గ్రామ అర్చకులు పానిగంటి తిరుపతయ్య అధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయంలో కుంకుమార్చన, లలిత సహస్రనామావళి, రుద్ర నమక చమకాలతో సీతారామచంద్ర స్వామి వారికి, మహాదేవుడు శివునికి అభిషేకం చేశారు. గ్రామ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారు ముక్త కంఠంతో శ్రీరామ భజన పాటలు పాడారు. అనంతరం సాయంకాలం లక్షదీపరాధన చేసి ఆకాశ దీపం వెలిగించారు. తదుపరి తులసి మాతకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని జరిపారు.ఈ వేడుకలో మద్దూరు గ్రామ మహిళలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనకళ్యాణ్ దివాస్ ను విజయవంతం చేయాలి




- తగరం సుభాష్ చంద్రబోస్ చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) బీఎస్పీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన జనకళ్యాణ్ దివాస్ ను విజయవంతం చేయాలని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శతాబ్ద కాలంగా బహుజనులు మానవ హక్కులకు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెళ్ళదీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కాలంలోనే మహాత్మా జ్యోతిబా పూలే నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగం వల్ల మాత్రమే బహుజన ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగం ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉందని, బహుజనులు మేల్కొని మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. రాజ్యాంగ రక్షణే ధ్యేయంగా బీఎస్పీ పార్టీ పోరాడుతుందన్నారు. బీఎస్పీ పార్టీ బలోపేతం కావడం, ఆర్థికంగా పుంజుకోవడమే లక్ష్యంగా జనకళ్యాణ్ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి విరాళాల సేకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు బీఎస్పీ పార్టీ బలోపేతానికి విరాళాలు అందజేయాలని కోరారు.

## వెంకటాపురంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాంలో దీపోత్సవం





వెంకటాపురం నవంబర్ (5) ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో,ని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ఉదయాన్నే బ్రహ్మ ముహూర్త సమయంలో గోదావరి నది స్థానాలు చేసి స్థానిక శివాలయాల ఆవరణలో (ముందు) దీపాలు వెలిగించి ఆ శివుని పేరుపేరునా స్తుతిస్తూ కోరికలు నెరవేరాలని మరియు వారు చేసే వ్యాపారం వ్యవసాయం వృద్ధి చెందాలని వారి కుటుంబాలు గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో మహిళలు పెద్ద ఎత్తున స్థానిక శివాలయాలకి విచ్చేసి 365 ఒత్తులు వేసిన దీపాలను వెలిగించి వారి భక్తిని చాటుకున్నారు. తదనంతరం ఆ శివయ్యకు భక్తుశ్రద్ధలతో కొబ్బరికాయలు ప్రసాదాలు సమర్పించుకుని భక్తులు ఆనంద పరవశమయ్యారు. ఆ దీపాల కాంతులలో దేవస్థానం దేదిప్పేమానంగా విరుజిల్లుతుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం06నవంబర్2025

# అకాల వర్షాలకు పంట నష్టం రైతులను వెంటనే ఆదుకోవాలి



రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 5:) అకాల వర్షాలకు రైతుల పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ వారు వెంటనే గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తే రైతులకు కొంతవరకు మేలు జరిగేదని పేర్కొన్నారు.ఇప్పటికే రైతుబంధు ఇవ్వాల్సింది ఇవ్వకపోవడంతో పెట్టుబడి సాయం కింద అప్పులు తెచ్చి రైతులు పంటలు సాగు చేయడం జరిగింది. ఇప్పుడు ఈ అకాల వర్షాలకు రైతులు మరింత నష్టపోయిన అప్పుల బాధలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా రైతుబంధు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం

# కార్తీకపౌర్ణమిసందర్భంగాబందోబస్తు



స్థానిక సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో …భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/5కార్తిక పౌర్ణమి రోజున శివాలయాల్లో దీపం వెలిగించడం వల్ల పుణ్యం వస్తుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో భక్తులు అశ్వాపురం మండలం లోని చింతిర్యాల గ్రామంలోని గోదావరి నది తీరాన గల అతి పురాతనమైన శివాలయంలో భక్తులు తెల్లవారుజామున నుండే ఆలయమునకు వెళ్లి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా మహిళలు ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలను వెలిగించి, వత్తులతో కూడిన దీపాలను గోదావరి నదిలో సమర్పించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గోదావరి నది తీరం మరియు ఆలయాల వద్ద భక్తుల దర్శనం కోసం వెళ్లే దారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు జాగ్రత్తలు చేపట్టారు

# ఆత్మహత్య ప్రయత్నం పెట్రోల్ పోసుకొని చేసిన తండ్రి కొడుకులని



స్థానిక సీ ఐ అశోక్ రెడ్డి స్టేషన్ కి తరలించారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/5 అన్ శక్తి నగర్ లో ప్రశాంత్ కుమార్, మల్లేష్ అను ఇద్దరు తండ్రి, కొడుకుల ఆత్మహత్య యత్నం. అశ్వాపురం మండలంలో హెవీ వాటర్ ప్లాంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని , సెంట్రల్ గవర్నమెంట్ హెవీ వాటర్ ప్లాంట్ లో ఉద్యోగం చేస్తున్న వ్యక్తులు డబ్బులు తీసుకుని మోసం చేశారు, ఉద్యోగం ఇప్పించడం లేదు, డబ్బులు ఇవ్వడం లేదు అని మనస్పర్థంతో ఈ ఆత్మహత్యాయత్నానికి సిద్ధమైనారు. బాధితులు ఇల్లందు పట్టణ వాసులుగా తెలిసింది. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పోలీస్ శాఖ వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమింపజేసి , న్యాయం జరిపిస్తామని అశ్వాపురం పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.




# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్5 / కొత్తగూడెం న్యాయశాఖ కల్పించిన అద్భుత అవకాశమైన ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని టూ టౌన్ సీఐ ప్రతాప్ సూచించారు. ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగనున్న ఈ అదాలత్ ద్వారా తమ కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సీఐ ప్రతాప్ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో ఏయే కేసులు పరిష్కారమవుతాయో వివరించారు. ముఖ్యంగా రాజీకి అనుకూలమైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసులను తక్షణమే పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు.చిన్న చిన్న కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దు," అని సీఐ ప్రతాప్ అన్నారు.లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని, కోర్టుల ద్వారా జరిగే సుదీర్ఘ ప్రక్రియను నివారించవచ్చని ఆయన వివరించారు. న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని, పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సీఐ ప్రతాప్ కోరారు.

# జూబ్లీహిల్స్ రోడ్‌షోలో ఎమ్మెల్యే శంకర్ హల్‌చల్



అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయం %–% వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండానే అభివృద్ధి ప్రతీక %–% వీర్లపల్లి శంకర్ యువత బైక్ ర్యాలీతో ప్రచారానికి మరింత వేగం షాద్‌నగర్/నవంబర్ 5 (ప్రజా గొంతుక):జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ రోడ్‌షోలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనీయ హాజరు ఇవ్వడం విశేషం. కాంగ్రెస్ జెండాలతో, నినాదాలతో, యువతరంలో జోష్‌తో వాతావరణం హోరెత్తింది. బుధవారం జరిగిన బైక్ ర్యాలీలో శంకర్, తన అనుచరులతో కలిసి ప్రదర్శనగా రూట్ మ్యాప్ మొత్తం తిరుగుతూ ప్రజల్లో ఉత్సాహం నింపారు. రేవంత్ రాకతో స్థానిక రాజకీయాలు కదిలిపోయాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో ప్రజాభిప్రాయం స్పష్టంగా కాంగ్రెస్ పక్షమే. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ కలిపి తీసుకెళ్లగల నాయకుడు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్, బిజెపి మాటల్లో కాదు %–% ప్రజలు నమ్మకం పెట్టుకునేది పనితీరు మీదే" అన్నారు.అంతేకాక ఆయన మరింత స్పష్టం చేస్తూ జూబ్లీహిల్స్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో మార్చగల శక్తి ఒక్క కాంగ్రెస్‌కే ఉంది. ఈ రోడ్‌షో ప్రజల నిర్ణయాన్నే బయటపెట్టింది. కాంగ్రెస్ తరంగం ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది," అని అన్నారు.రోడ్‌షోలో యువత నినాదాలు, కార్యకర్తల ఉత్సాహం, ప్రజల అభివాదాలతో వాతావరణం సజీవంగా మారింది.అక్కడక్కడా కాంగ్రెస్ వాతావరణం పండుగలా మారింది.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ ఆది మహావిష్ణు

# దేవాలయంలో ప్రత్యేక పూజలు



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం పరిధిలోని శ్రీ ఆదిమావిష్ణు దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా స్వామివారి సన్నిధిలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు జరిపించడం జరిగినది.దేవాలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటికీటలాడినది. స్వామివారి దర్శనం కొరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.దేవాలయానికి మొదటిసారి వచ్చిన భక్తులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.తెలంగాణలో ఏకైక దేవాలయం విష్ణు దేవాలయం దేవలమ్మ నాగవరం గ్రామములో ఉండడం దేవలమ్మ నాగవరం గ్రామ ప్రజల అదృష్టమని వచ్చిన భక్తులు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ కొయిగూర బాబు డబ్బికార్ రాజేష్ దంపతులు, పూజారులు మాధవులు,హరి అదే విధంగా దేవాలయ సిబ్బంది కుంటి యాదయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# మూసుకుపోతున్న రహదారి పట్టించుకోమన్న ప్రయాణికులు





జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల నుండి గొల్లపల్లి రెండు వరసల రహదారి ఇరుకుగా మారడంతో వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో ఇరువైపులా ప్రయాణం చేస్తున్న వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. భారీగా కురిసిన వర్షాల వల్ల రహదారి గుంతలు పడి ప్రమాదాలకు గురవుతున్నారు గొల్లపెల్లి నుండి జగిత్యాల వరకు దాదాపు 4 లైన్ల రోడ్డు విస్తరణకు నోచుకోవడం లేదు ఇందుకు తోడుగా రోడ్డుకు ఇరువైపులా హరితహారం పథకం కింద పెట్టిన చెట్లు కొమ్మలు పిచ్చి మొక్కలు రోడ్డుపై దాక రావటంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనదారులు ఎంతో ఇబ్బందిగా ఉండడంతో. వరుస ప్రమాదలు జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కనీసపు ప్రమాద సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో కొంతకాలంగా ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ రోడ్డు ఇలాగే ఉంటే ప్రమాదలు ఎక్కువ అవుతాయని. ఇకనైనా అధికారులు స్పందించి రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని గుంతలను పూడ్చాలని కోరుతున్న వాహనదారులు.

# కచ్చు కొమురయ్య బి ఆర్ యస్ మండల నాయకులు



ఈ రోడ్డు అతి ముఖ్యమైన రోడ్డు దాదాపు పెద్దపెల్లి జిల్లా నుండి గొల్లపెల్లి మండలం మీదిగా జగిత్యాల జిల్లా వరకు భారీ నుండి అతి భారీ వాహనాలు వస్తుంటాయి. ఇంతకుముందు ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయి. కాబట్టి అధికారులు స్పందించి గుంతలు లేకుండా రోడ్డుని పునర్ నిర్మించాలి.

# కట్ట మహేష్ బి.జె.పి మండల సీనియర్ నాయకులు



మా ఊరు రోడ్డు పరిస్థితి ఇంతేనా..? ప్రచారంలో హామీలకు పరిమితమా ఇన్ని రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి పటింపు లేదు, నిత్యం రద్దీ ఉండే మా ఊర్లో నడి పొద్దు నుండి దాదాపు 4 కిలో మీటర్ల పొడవు ఉంటుంది రోడ్డు విస్తరణ పనులు జరిపించాలి. సమన్వయంతో ఊరు అభివృద్ధికి పాలు పంచుకుందాం.



# సమాజ శ్రేయస్సు కోసం పుట్టిన నాయకుడు పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 05:సమాజం మారాలని కోరుకునే వ్యక్తికే ఇలాంటి అరుదైన ఆలోచనలు వస్తాయి. అలాంటి సుదీర్ఘ నాయకుడు మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. రాజకీయాల్లో అధికారం కోసం కాదు, సమాజ మార్పు కోసం అడుగు వేస్తున్న నాయకుడు, ప్రజలకు మాయమాటలు చెప్పి గెలవాలని పార్టీల కాలం ముగిసింది. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసే గుణం కలవాడు. నాయకత్వం అంటే కుర్చీ కాదు బాధ్యత, మహేష్ గుప్తా వేసే ప్రతి అడుగు ప్రజల కొరకు, సమాజ శ్రేయస్సు కొరకు, పదవున్నా లేకున్నా నిరంతరం మండల అభివృద్ధికి కృషి చేస్తానని పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

# శ్రీకృష్ణ గీతా మందిరంలో అంగరంగ వైభవంగా కార్తీకపౌర్ణమిదీపోత్సవం




తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక శ్రీకృష్ణ గీతా మందిరంలో కార్తీక పర్వదినాన్ని పురస్కరించుకొని , కార్యనిర్వహణ కమిటీ మరియు ఆలయ పూజారి కృష్ణానంద ఆధ్వర్యంలో ఆకాశదీపం వెలిగించి కార్తీక పౌర్ణమి యొక్క విశేషాలను భక్తులకు తెలియజేశారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రతిమలను భక్తులు వెలిగించారు ఇట్టి మహోత్తర కార్యక్రమంలో కౌడ లక్ష్మీనారాయణ,మచ్చ చిరంజీవి, నాగ బండి బలరాములు, కొండం బాపిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలనీ ట్రాఫిక్ ఏసిపి కి వినతి




శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 05 (ప్రజాగొంతుక) : పాదచారులభద్రత కోసం జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలనీ బుధవారం కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, సిఐ ట్రాఫిక్ విద్యాసాగర్ రెడ్డిలను మాజీ కౌన్సిలర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ లోని జాతీయ రహదారిపై రోడ్డు దాటాలంటే కాలేజీ విద్యార్థులు, వృద్దులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డు దాటుతూ ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. ప్రమాద నివారణ చర్యలకోసం జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయాలనీ కోరారు. సానుకూలంగా స్పందించిన ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలం శ్రీను పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



శివాలయాల్లో పోటెత్తిన భక్తులు ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 05)సూర్యాపేట: కార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర త్రిశక్తి అయ్యప్ప, ఆంజనేయ స్వామి దేవాలయం లోని శివాలయంలో అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరమశివునికి ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు.బుధవారం తెల్లవారుజాము నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో శివ పార్వతుల అనుగ్రహం అనుగ్రహం కొరకు కార్తీక మాసం అత్యంత ప్రీతికరమైన మాసం కావడంతో మహిళలు కార్తీకదీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. ఓం నమః శివాయ శంభో శంకర హర హర మహాదేవ అంటూ శివనామ స్మరణతో శివాలయాలు మార్మోగాయి. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో శివాలయంలో, పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ ఎస్సై శివతేజ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీనే: కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 05 (ప్రతినిది) : జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నిక ప్రచారం లో భాగంగా షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామంలోని వెటర్నరీ కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ తో కలిసి సాయిబాబా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరని, వారు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారని అన్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారని, అడుగడుగునా జనాలు హారతులతో తమ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తప్పకుండా ఎగురబోయేది బిఆర్ఎస్ జెండానే అని అన్నారు.




# జూబ్లీహిల్స్‌లో బీజేపీ రోడ్‌షోలు విజయవంతం చేయండి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

కేంద్ర మంత్రులు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ పాల్గొననున్న భారీ ర్యాలీలుదీపక్ రెడ్డిని గెలిపించి అభివృద్ధికి తలుపులు తెరవాలని పిలుపుషాద్ నగర్/నవంబర్ 5 (ప్రజా గొంతుక):జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో రేపు (నవంబర్ 6) ప్రారంభమయ్యే బీజేపీ రోడ్‌షోలను ఘనవిజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు మరియు రోడ్‌షో పర్యవేక్షకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. రోడ్‌షోల్లో కేంద్ర మంత్రులు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎంపీ కిషన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, అలాగే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.యూసఫ్‌గూడ మరియు బోరబండ డివిజన్‌ల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి, రోడ్‌షోల నిర్వహణ, ప్రజా సమీకరణ, ప్రచార వ్యూహంపై సిద్ధతలను నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సమీక్షించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశం వెంకటేశ్వరులు, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూజూబ్లీహిల్స్ అభివృద్ధి నామమాత్రంగా మాత్రమే జరిగింది. ఇక్కడ నిజమైన మార్పు రావాలంటే బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయం చాలా కీలకం. అభివృద్ధి %–% పారదర్శక పాలన %–% ప్రజా సంక్షేమం మా లక్ష్యం" అన్నారు.అతను మరింతగా చెప్పారు"ప్రతి ఇల్లు, ప్రతి కాలనీ, ప్రతి ఓటరుకు బీజేపీ సంకల్పాన్ని చేరవేయండి. రేపటి రోడ్‌షో ప్రజా శక్తిని చూపించేది. కార్యకర్తలు, యువత, మహిళలు భారీగా పాల్గొని రోడ్‌షోలను విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచారానికి షాద్‌నగర్ నేతల జోష్




ఘన విజయం ఖాయం %–% నాయకుల విశ్వాసంజూబ్లీహిల్స్, నవంబర్ 5(ప్రజా గొంతుక)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకులు వేగం పెంచారు. ఇంటింటి ప్రచారం, ప్రజల్లోకి చేరడం ద్వారా పార్టీ తరఫున బలమైన సందేశాన్ని అందిస్తున్నారు. బుధవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా పాల్గొన్నారు. అదేవిధంగా మైనారిటీ నాయకులు ఎండి ఖాదర్ ఘోరి, సయ్యద్ సాదిక్ కూడా ప్రచారంలో భాగమయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూవన్నాడ ప్రకాష్ గౌడ్ అన్నారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తరంగం స్పష్టంగా కనబడుతోంది. ప్రజలు మార్పు తీర్మానించారు. కాంగ్రెస్ ఘన విజయం ఖాయం.%శ్రీ%సర్వర్ పాషా పేర్కొన్నారు."ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రజలు కాంగ్రెస్‌పై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఎండి ఖాదర్ ఘోరి చెప్పారు."జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి నిలిచిపోయింది. సమస్యలు పేరుకుపోయాయి. వీటికి పరిష్కారం కాంగ్రెస్ చేతిలోనే ఉంది.సయ్యద్ సాదిక్ అన్నారు:"ఈసారి రాజధాని నగరంలో కాంగ్రెస్ జెండా ఎగరవడం ఖాయం. జూబ్లీహిల్స్ తీర్పు స్పష్టంగా కాంగ్రెస్ పక్షంలో ఉంది."కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహభరితంగా కొనసాగించారు.

# వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



జగిత్యాల జిల్లా నవంబర్ 5 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమ్రాజు పల్లి గ్రామంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, గణపతి పూజ గౌరీ పూజ క్రతువులు పూజ భక్తజనం మధ్య ఘనంగా నిర్వహించారు. బుధవారం కార్తీక మాసం పౌర్ణమి పురస్కరించుకుని కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీరమ సమేతా సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యాచార్యుల కరకములచే వేధమంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 8 మంది జంటలు పాల్గొన్నాయి. అలాగే దేవీ నవరాత్రి ఉత్సవాల లో అమ్మవారికి సమర్పించిన ఓడిబియ్యంతో మహా అన్నదాన ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్త మహాశయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి ఔషధ యువజన కేంద్రం ప్రారంభం..



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఔషధ యువజన కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో శుభసూచకం అదేవిధంగా అన్ని రకాల మాత్రలు ఇటి కేంద్రంలో ధరసడలింపులో అందుబాటులో ఉంటాయి ప్రతి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథిగా వచ్చిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జుల సుధాకర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిలువేరు సంపత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుంకరి యాదగిరి ముక్కెర కృష్ణ, కొండం రవి, ఆకునూరివేణుగోపాల్ చారి నేతల సంపత్, తదితరులు పాల్గొన్నారు..



# మండలంలో పర్యటన

పలు. కుటుంబాల్ని పరామర్శించిన రేగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలంలో బుధవారం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/5 పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మొండికుంటలో అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి సతీమణి కొల్లు లక్ష్మమ్మ ఇటీవల హైదరాబాదులో శస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహానికి రావడంతో వారిని పరామర్శించి, అదే గ్రామంలో బుధవారం ఎడ్ల సైదిరెడ్డి పరమపదించటంతో వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి , సీనియర్ నాయకులు కాసరబాద శ్రీనివాస్,మిట్ట కంటి వెంకటరెడ్డి,వెంగళ బిక్షం రెడ్డి, వల్లభనేని వసంతరావు,ఎడ్ల ప్రతాపరెడ్డి,శ్యామల యాదగిరి రెడ్డి,శ్యామల పుల్లారెడ్డి,పాయం సీతారాములు,మొండికుంట గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాటి మన్మధ రెడ్డి,రామగిరి భాస్కర్, బీసీ సెల్ నాయకులు తాటిపాముల రమేష్ బొడ్డోజు రామాచారి,అంబటి కర్ర శ్రీను,పాయం ఎర్రయ్య,కళ్లెం సత్తిరెడ్డి, బిరెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు




# శంషాబాద్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రత్యేక సేవల వివరాల విడుదల

భక్తులు సేవల్లో పాల్గొనాలని దేవాలయ కమిటీ పిలుపుప్రజా గొంతుక శంషాబాద్ ు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోసం అందుబాటులోనున్న ప్రత్యేక సేవల వివరాలను దేవాలయ కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఆలయ అభివృద్ధి, నిర్వహణకు భక్తుల సహకారం అత్యంత ముఖ్యం అని పేర్కొంటూ, భక్తులు స్వచ్ఛంద సేవలు, దానాలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.సేవల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:1. అన్నప్రసాదం %–% రూ 18,0002. గణపతి హెూమము ం అభిషేకము ం పడి పూజ (పడి వెలిగింపు) ం అన్నప్రసాదం %–% రూ 51,0003. గణపతి హెూమము ం అభిషేకము ం పడి పూజ ం అన్నప్రసాదం ం భజన మండలి %– ?75,000

% ఈ సేవ ఆ రోజున ఒక్క భక్తుడి పేరుతో మాత్రమే నిర్వహించబడుతుంది.4. 18 వ పడి పూజ ప్రత్యేక సేవ %–% రూ 1,08,000

ఈ సేవలో గణపతి హెూమము, అభిషేకము, పడి పూజ, భజన మండలి, అన్నప్రసాదంతో పాటు దేవాలయం మొత్తం పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించబడుతుంది.ఈ సేవ కూడా ఆ రోజున ఒక్క భక్తుడికే కేటాయించబడుతుంది.గమనిక:దేవాలయ అభివృద్ధి కోసం భక్తులు నగదు రూపేణ గాని, వస్తు రూపేణ గాని తమ సహకారం అందించవచ్చని కమిటీ కోరింది.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:
99486 58481
96426 88481

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం06నవంబర్2025

# వికలాంగుల హామీలు నిలబెట్టని రేవంత్ ప్రభుత్వం



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి గిద్దె రాజేష్ పిలుపు హైదరాబాద్, నవంబర్ (ప్రజా గొంతుక )అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా వికలాంగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఆగ్రహం వ్యక్తమైంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలని వికలాంగుల శ్రేణులు సిద్ధం కావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు.బుధవారం జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన వికలాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ"పార్టీ అధికారంలోకి వొస్తే వికలాంగుల పెన్షన్‌ను నెలకు ?6,000కి పెంచుతామని, వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తామని, బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ చేసిన హామీలు ఏవీ నెరవేర్చలేదు" అన్నారు."ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా విభజిస్తామని చెప్పి ఓట్లు దోచుకున్నారు. కానీ రెండేళ్లు గడిచినా అమలు జాడలేదు" అన్నారు."స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి పూర్తిగా తిరస్కరించడం బాధాకరం" అని పేర్కొన్నారు.స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు, జగిత్యాల ఘటన ఉదాహరణలుసీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వికలాంగులపై అవమానకర వ్యాఖ్యలు చేసినా, ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారుజగిత్యాల జిల్లా కలెక్టర్ వద్ద సమస్య చెప్పడానికి వచ్చిన వికలాంగుడిని పోలీసులు లాగి తీసుకెళ్లినా ప్రభుత్వం నిశ్శబ్దంగా చూస్తోందని అన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిద్దాంవికలాంగుల సమాజానికే కాదు, రాష్ట్రంలోని అన్ని సబ్బండ వర్గాలకు హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డి పాలనకు ఇది మళ్లీ హెచ్చరిక సమయం. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌ను ఓడిస్తే ప్రభుత్వానికి బుద్ధి వస్తుంది" అని రాజేష్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారు:బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ మహేష్ నాయక్, నిరుద్యోగ వికలాంగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోలి మల్లేష్, వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, జంజీరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:05నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నల్గొండ జిల్లా కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను పుట్టిన రోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు

# శాస్త్రీయ విద్య విధానమే అంతిమ లక్ష్యం



విద్య వ్యాపారీకరణకు వ్యతిరేకంగా విద్యార్థుల ఐక్యం కావాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/5జరగబోయే ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండల మహాసభలను జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్అశ్వాపురం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి.అధ్యక్షత నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ రేపు అశ్వాపురం మండల కేంద్రంలో జరగబోయే ఏఐఎస్ఎఫ్ మండల మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించాలని ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం వైపు ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ చేసే పోరాటాలలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకై పాటుపడాలని ఏఐఎస్ఎఫ్ అశ్వాపురం మండలం మహాసభలో తీసుకునే నిర్ణయాలు విద్యారంగ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేసేలా విద్యార్థులు ఈ మహాసభను జయప్రదం చేయాలని అజిత్ కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కెనపల్లి నాగేంద్రబాబు, మండల నాయకులు, పడిదల నిఖిల్, రమ్య, మౌనిక, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు..




## ఆర్ ఎస్ ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో చిన్నారులకుశిక్షణకార్యక్రమాలు.

గ్రామ శాఖ అధ్యక్షులు కురువ లోకేష్.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. ఆర్ఎస్ఎస్ జిల్లా శాఖ ఆదేశానుసారం,జోగులాంబగద్వాలజిల్లాఇటిక్యాలమండలంచాగాపురం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంనందుఆర్ఎస్ఎస్,గ్రామశాఖఅధ్యక్షులుకురువలోకేష్,ఆధ్వర్యంలోప్రతిరోజుసాయంత్రం6.00 గంటల నుండి 7.00 గంటల వరకు ఒక గంటపాటుచిన్నారులకు వ్యాయామం,యోగ,ఆటలు, దేశభక్తి, దైవభక్తి మొదలగుకార్యక్రమాలు నేర్పించబడునని లోకేష్ గ్రామప్రజలకుతెలియజేశారు.కావునచిన్నారులతల్లిదండ్రులుపిల్లలకుచిన్నప్పటినుంచేదైవభక్తి, దేశభక్తి,పిల్లలలోసృజనాత్మక శక్తిని పెంపొందించేలా వేకువజామునే,దేవాలయం దగ్గరకు పిల్లలను పంపించే విధంగా కృషి చేయాలనిలోకేష్,చిన్నారులతల్లిదండ్రులకువిజ్ఞప్తి చేశారు.పిల్లలకుసంస్కారంనేర్పించడంలో మొదటి బాధ్యతగా భావించి చిన్నారులను శిక్షణా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో పంపిస్తారని లోకేష్,ఆశాభావంవ్యక్తం చేశారు.

# తీపిని కాదు, ఆరోగ్యాన్ని ఆస్వాదించండి



'ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 5/ కొత్తగూడెం:కార్మికుల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న సంస్థ, ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం రోజున విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వర్క్‌షాప్ డి.జి.ఎం. క్రిస్టోఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆరోగ్యవంతమైన కార్మికులే సంస్థకు బలం: డి.జి.ఎం. క్రిస్టోఫర్డి.జి.ఎం. క్రిస్టోఫర్ మాట్లాడుతూ, కార్మికులు తమ వృత్తిపరమైన రక్షణతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలను తప్పక పాటించాలని ఉద్బోధించారు. సంస్థ సీ.ఎం.డి. బలరాం గారి మార్గదర్శకత్వంలో మరియు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు గారి పర్యవేక్షణలో కార్మికుల సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. ఆరోగ్యవంతమైన కార్మికులే సంస్థకు అత్యంత బలమని ఆయన పేర్కొన్నారు.డయాబెటిస్ నియంత్రణకు ఆరోగ్య సూత్రాలు: డాక్టర్ లలితమెడికల్ ఆఫీసర్ డాక్టర్ లలిత తన సందేశంలో, కార్మికులు డయాబెటిస్ పట్ల పూర్తి అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆరోగ్య విభాగం ద్వారా సంస్థ వ్యాప్తంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం తమ లక్ష్యమని తెలిపారు. ఆమె అందించిన ఆరోగ్య సూత్రాలు: పౌష్టికాహారం: అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, అధిక కొవ్వు పదార్థాలు, మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లు మానుకోవాలి. జీవనశైలి: వ్యాయామం, నడక, మితాహారం, తృణధాన్యాల వినియోగం పెంచాలి. తాజా ఆకుకూరలు, శాకాహారం ఎక్కువగా తీసుకోవాలి.ఒత్తిడిని తట్టుకోవడానికి ధ్యానం, యోగా వంటి పద్ధతులు పాటించాలి.ముఖ్యంగా, డయాబెటిస్ రోగులు వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడాలని, వారి సలహా లేకుండా ఆపడం లేదా మార్చడం చేయకూడదని డాక్టర్ లలిత కోరారు. అలాగే, షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు డయాబెటిస్ నియంత్రణపై తమ సందేహాలను అడుగగా, డాక్టర్ లలిత వారికి సమాధానం ఇచ్చి, స్పష్టమైన పరిష్కార మార్గాలు చూపించారు.సద్వినియోగం చేసుకోండి: మధు కృష్ణఈ కార్యక్రమానికి గుర్తింపు కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి. పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. సంస్థ చేపడుతున్న ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలను కార్మికులు సద్వినియోగం చేసుకుని, డాక్టర్లు తెలిపిన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ మెరుగైన జీవితం గడపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెంట్ ఇంజనీర్ బి. శంకర్, అనిల్, ఉపేందర్ బాబు, ఐ ఎన్ టి యు సి పిట్ కార్యదర్శి సత్తార్ పాషా, అన్ని సెక్షన్ల కార్మికులు, సూపర్వైజర్లు, అప్రెంటిస్ ట్రైనీలు పెద్ద సంఖ్యలో పాల్గొని డయాబెటిస్ నియంత్రణపై అవగాహన పెంచుకున్నారు.

## నవీన్ యాదవ్ గెలుపును కాంకిస్తూ టిబిసీ సంఘం ఆధ్వర్యంలో ప్రచారం





ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 05)సూర్యాపేట: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుని కాంక్షిస్తూ సూర్యాపేట జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం చిరు వ్యాకారులను, నియోజకవర్గ ప్రజలను నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలను కోరారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అడ్డుకుంటున్న అగ్రకుల పార్టీలను ఈ ఎన్నికల్లో తిరస్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ రాష్ట్ర అధికార ప్రతినిధి కంచుకొమ్ముల వెంకటేశ్వర్లు, నాయకులు భయ్యా మల్లికార్జున యాదవ్, కొమ్ము వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నూతన ఎస్ఐ గా నాగరాజు బాధ్యతల స్వీకరణ



ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబవి, నవంబర్ 5: చిన్నంబావి మండల ఎస్ఐ గా నాగరాజు బాధ్యతలు తీసుకున్నారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బదిలీపై వెళ్లగా నారాయణ పేట వీ ఆర్ లో ఉన్న విధులు నిర్వహిస్తున్న నాగరాజు బదిలీపై ఇక్కడికి వచ్చారు. సబ్ఇన్స్పెక్టర్ నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం విఘాతం కలిగించకుండా మండల ప్రజలు సహకరించాలని కోరారు విధులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారిపై అయినా చర్య తప్పవని హెచ్చరించారు తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శు భాకాంక్షలు తెలిపారు.

# చాకరి మెట్లలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 05:మెదక్ జిల్లా. శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ తెలిపారు. అలాగే భక్తులు కార్తీక దీపాలను వెలిగించి ముక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.



# హరీష్ రావుని పరామర్శించిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, బచ్చన్నపేట మండలం.తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి స్వర్గీయ తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి హరీష్ రావుని పరామర్శించి సంతాపం ప్రకటించిన బచ్చన్నపేట, బిఆర్ఎస్ నాయకులు, కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి, బచ్చన్నపేట మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, అలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు కానుగంటి బాలచందర్, వేముల లక్ష్మణ్ గౌడ్, బచ్చన్నపేట పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, పార్టీ నాయకులు జూకంటి కిష్టయ్య, మన్నాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శాకంపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.